# శారీరక దృఢత్వానికి,మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం

## :- తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి.






విభారే న్యూస్ కర్నూలు ప్రతినిధి ఫిబ్రవరి 9నగరంలోని ఎస్టీబీసీ డిగ్రీ కళాశాల మైదానంలో జనవరి 23 నుంచి అమిత హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అమిత క్రికెట్ ప్రీమియర్ లీగ్ కార్యక్రమానికి నేడు ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక దృఢత్వానికి మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో అవసరమని అమిత హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న అమిత క్రికెట్ ప్రీమియర్ లీగ్ కు వివిధ రాష్ట్రాల నుండి క్రికెట్ క్రీడాకారులు హాజరవ్వడం మంచి పరిణామం క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న అమిత హాస్పిటల్ యండీ కృష్ణ మావి చాపే,నిర్వాహకులు అర్జున్,నిరంజన్,శివకృష్ణ,చాంద్, జమీర్,వెంకీ,రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్ లను ఆయన అభినందించారు. ఈ సందర్భంగా అమిత హాస్పిటల్ యండీ కృష్ణ మావి చాపే మాట్లాడుతూ అమిత హాస్పిటల్ ఆద్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ తో పాటు ఇదే వేదికలో రక్తదాన శిబిరము నిర్వహించామని ప్రజాసేవలో భాగమవ్వాలనే ఆలోచనతో అమిత హాస్పిటల్ ఆద్వర్యంలో అనేక ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని క్రీడలను ప్రోత్సహించానే ఉద్దేశంతోనే అమిత క్రికెట్ ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్నామన్నారు ఆర్వీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు రాయలసీమ రవికుమార్ మాట్లాడుతూ కృష్ణ మావి చాపే ఎంతో ఖర్చులు, వ్యయప్రాయసలకోర్చి అమిత క్రికెట్ ప్రీమియర్ లీగ్ ని నిర్వహించడం అభినందించదగ్గ విషయమన్నారు ఈ కార్యక్రమంలో క్రికెట్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## నేడు మున్సిపాలిటీలో బడ్జెట్ సమావేశం--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 09 :-మున్సిపాలిటీ పరిధిలో 2026?27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌పై చర్చించేందుకు మంగళవారం ఉదయం 11 గంటలకు మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో బడ్జెట్ సమావేశం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ బి. శేషన్న ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమా వేశంలో మున్సిపాలిటీ



ఆదాయ?వ్యయ అంచనాలు, ప్రస్తుత ఆర్థిక పరిస్థితి, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల విస్తరణ, పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, రహదారులు, వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చ జరగనుందని తెలిపారు. అలాగే పట్టణాభివృద్ధికి అవసరమైన కొత్త ప్రతిపాదనలు, ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా తీసుకోవాల్సిన చర్యలపై కూడా సమావేశంలో నిర్ణయాలు తీసుకోనున్నట్లు చెప్పారు. మున్సిపల్ కౌన్సిలర్లు, సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ కోరారు.

## వెట్టి చాకిరి రహిత జిల్లా లక్ష్యం--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 09-ప్రతి ఒక్కరి సహకారంతో వెట్టి చాకిరి రహిత జిల్లాగా నంద్యాలను తీర్చిదిద్దాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ తెలిపారు. వెట్టి చాకిరి నిర్మూలన చట్టం అమలులోకి వచ్చి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సంబంధిత కరపత్రాలు, పోస్టర్లను ఆవిష్కరించారు. వెట్టి చాకిరి బలవంతపు శ్రమగా పేర్కొన్న ఆయన, ఇది నేరమని, శిక్షార్హమని తెలిపారు. ఇలాంటి ఘటనలు తెలిసిన వెంటనే సంబంధిత రెవెన్యూ లేదా కార్మిక శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. వెట్టి చాకిరి



కార్మికులను గుర్తించి పునరావాసం కల్పించడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ కరీముల్లా, కో కన్వీనర్లు ఫిలిక్స్, అక్బర్ భాష, న్యాయ సలహాదారు సయ్యద్ అమీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కాళహస్తికి 40 టన్నుల కూరగాయల వితరణ--

## మహా శివరాత్రి అన్నదానానికి నంద్యాల మార్కెట్ ప్రసాద్ సేవ---

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 09-సర్వ క్షేత్రములకు రత్నమైన శ్రీ కాళహస్తి క్షేత్రం భూలోకంలో దక్షిణ కైలాసంగా, భాస్కర క్షేత్రంగా, సద్యోముక్తి క్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. పంచభూత క్షేత్రాలలో వాయు లింగ క్షేత్రంగా విశేష ఖ్యాతిని గాంచింది. మూగ జీవాలకు మోక్షం ప్రసాదించిన క్షేత్రంగా, రాహు కేతు పూజలకు ప్రసిద్ధిగా శ్రీ కాళహస్తి క్షేత్రం భక్తుల విశేష ఆరాధనకు నిలుస్తోంది. ఈ నెల 10వ తేదీ నుంచి 23వ తేదీ వరకు జరుగుతున్న మహా శివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా



దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి అవసరమైన కూరగాయలను నంద్యాల కు చెందిన ప్రముఖ వ్యాపారి మార్కెట్ ప్రసాద్ స్వామి సేవలో వితరణ చేస్తున్నారు. ఈ ఏడాది బ్రహ్మోత్సవాల కోసం సుమారు 40 టన్నుల కూరగాయలను అన్నదాన కార్యక్రమానికి అందించడం విశేషంగా నిలిచింది. సోమవారం సాయంత్రం లారీ ల ద్వారా నంద్యాల నుంచి శ్రీ కాళహస్తి కి కూరగాయలను పంపించారు. గత 19 సంవత్సరాలుగా తన కుటుంబ సభ్యుల సహకారంతో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ కాళహస్తి దేవస్థానానికి నిరంతరంగా కూరగాయల వితరణ చేస్తూ సేవా దృక్పథాన్ని చాటుకుంటున్నట్లు మార్కెట్ ప్రసాద్ తెలిపారు. పరమేశ్వరుని ఆశీస్సులతో రెండున్నర టన్నుల కూరగాయల వితరణతో ప్రారంభమైన ఈ సేవ నేడు 40 టన్నుల స్థాయికి చేరిందని ఆయన పేర్కొన్నారు. భక్తుల కోసం సేవ చేయడమే తమ కుటుంబానికి లభించిన పరమ భాగ్యంగా భావిస్తున్నట్లు తెలిపారు. నంద్యాల జిల్లా లో జరిగే పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు కూరగాయల వితరణ చేస్తూ సమాజంలో మంచి గుర్తింపు పొందినట్లు వివరించారు. ప్రస్తుతం శ్రీ కాళహస్తి దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి బాపిరెడ్డి ఆధ్వర్యంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో సాగుతున్నాయని, భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటం ఆనందకరమని తెలిపారు. స్వామి సేవలో నిస్వార్థంగా సేవలందిస్తున్న మార్కెట్ ప్రసాద్ కుటుంబాన్ని పలువురు భక్తులు, దేవస్థానం అధికారులు అభినందించారు.

# ప్రజా అర్జీలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

## పిజిఆర్ఎస్ కు 278 దరఖాస్తులు

## జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్

నంద్యాల, ఫిబ్రవరి, 09 :-ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమా మహేశ్వరి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ మాట్లాడుతూ....ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలన్నారు. అర్జీదారుడు ఇచ్చిన ప్రతి ఒక్క అర్జీని క్షుణ్ణంగా చదివి సంబంధిత శాఖ అధికారులుకు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పరిష్కరించిన అర్జీల పట్ల అర్జీదారుడి సంతృప్తి స్థాయిని కూడా తెలుసుకోవడం జరుగుతోందన్నారు. అదే విధంగా రీఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించడం జరుగుతోందన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలుఆళ్లగడ్డ మండలం, పి.చింతకుంట గ్రామానికి చెందిన బి.సాలమ్మ తన భర్త చనిపోయాడని ఆర్థిక చేయూత కోసం తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ డిఆర్ఓకు అర్జీ సమర్పించారు. బేతంచెర్ల మండలానికి చెందిన వై.లక్ష్మి తనకు బేతంచెర్ల నగర పంచాయతీలోని టిడ్కో గృహాల్లో జి-52 ప్లాట్ ను కేటాయించడం జరిగిందని, కానీ సదరు ప్లాట్ ఎక్కడ ఉందో ఇంత వరకూ చూపలేదని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిఆర్ఓకు దరఖాస్తు అందజేశారు. బండి ఆత్మకూరు మండలం, ఎర్నపాడు గ్రామానికి చెందిన సి. రాఘవేంద్ర రెడ్డి తనకు ఇంతవరకు మినీ గోకులంకు సంబంధించిన నగదు జమ కాలేదని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిఆర్ఓకు అర్జీ సమర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో 278 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా రెవెన్యూ అధికారికి అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. వెట్టి చాకిరి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలివెట్టి చాకిరి రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం వెట్టి చాకిరి చట్టం 1976 రద్దు చేసి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా అందుకు సంబంధించిన కరపత్రాల పోస్టర్లను డిఆర్ఓ ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమామహేశ్వరి, జిల్లా కన్వీనర్ కరీముల్లా, కో కన్వీనర్లు ఫిలిక్స్, అక్బర్ భాష, న్యాయ సలహాదారులు సయ్యద్ అమీర్ భాష తదితరులు పాల్గొన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ మాట్లాడుతూ వెట్టి చాకిరి అనేది ఒక రకమైన బలవంతపు శ్రమ అని, దీనిలో ప్రజలు అప్పు తీర్చడానికి పని చేయవలసి వస్తుందన్నారు. ఇవి ప్రజలను దోపిడీ, పేదరికం మరియు నియంత్రణ అనే వలయాలలో చిక్కుకునేలా చేయడం జరుగుతోందన్నారు. వెట్టి చాకిరి, వ్యక్తుల స్వేచ్ఛను మరియు గౌరవాన్ని హరిస్తుందన్నారు. వెట్టి చాకిరిని పూర్తి స్థాయిలో కట్టడి చేయడానికి 1976లోనే దేశవ్యాప్తంగా వెట్టి చాకిరిని వ్యవస్థ నిర్మూలన చట్టం రద్దు చేసిందన్నారు. అప్పు తీర్చడానికి ఎవరినీ బలవంతంగా పని చేయమని ఒత్తిడి చేయించకూడదన్నారు.

# లారీ, బస్ డ్రైవర్లకు ఉచిత ఆరోగ్య-కంటి పరీక్షలు

## రోడ్డు భద్రతకు 'మేకింగ్ ది డిఫరెన్స్'తో కలిసి రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే కార్యక్రమం

నంద్యాల, ఫిబ్రవరి 09:-రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా "మేకింగ్ ది డిఫరెన్స్" ఎన్జీఓ సహకారంతో నంద్యాల లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రాంగణంలో లారీ డ్రైవర్లు, బస్ డ్రైవర్లు, క్లీనర్లకు రెండు రోజుల పాటు ఉచిత ఆరోగ్య మరియు కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా అదనపు ఎస్పీ కుమారి జావళి, రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే ప్రాజెక్టు హెడ్ మదన్మోహన్ వంగర, నంద్యాల ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ మాధవీలత, ట్రాఫిక్ సీఐ చాను బాషా, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో సుమారు 200 మంది డ్రైవర్లకు సాధారణ ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించగా, అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ కుమారి జావళి మాట్లాడుతూ డ్రైవర్ల ఆరోగ్యం రోడ్డు భద్రతకు కీలకమని పేర్కొన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలను డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే ప్రాజెక్టు హెడ్ మదన్మోహన్ వంగర మాట్లాడుతూ డ్రైవర్ల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని తెలిపారు.

# తృప్తి కాంటీన్‌లో కలెక్టర్ భోజనం--



విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 09 :?రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశం అనంతరం భోజన విరామ సమయంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ లు జిల్లా అధికారులు, ప్రజలతో కలిసి తృప్తి కాంటీన్‌లో మధ్యాహ్న భోజనం చేశారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తృప్తి కాంటీన్‌ను కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లు సందర్శించి అక్కడ అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, వంట విధానం, ధరలపై సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. సామాన్య ప్రజలకు తక్కువ ధరకు పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించడమే లక్ష్యంగా తృప్తి కాంటీన్లను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు నేరుగా ఉపయోగపడే సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మెప్మా పీడీ వెంకటదాస్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పలువురు పాల్గొన్నారు.

# రెవెన్యూ క్లినిక్స్‌లో 164 అర్జీల స్వీకరణ--




విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 09 :-భూసమస్యలను నాణ్యతతో పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా నంద్యాల జిల్లాలో 164 అర్జీలు స్వీకరించినట్లు జిల్లా రెవెన్యూ అధికారి డి. రాము నాయక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్స్‌లో ప్రజల నుంచి భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించామని చెప్పారు. ఈ అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా అడంగల్ సవరణలు, అసైన్డ్ భూములు, భూఆక్రమణలు, ఆర్ఓఆర్, సర్వే?రీ సర్వే, 22-ఎ భూములు, దేవాదాయ, వక్ఫ భూములకు సంబంధించిన సమస్యలపై దరఖాస్తులు వచ్చినట్లు డిఆర్ఓ పేర్కొన్నారు. స్వీకరించిన ప్రతి సమస్యకు ప్రత్యేక శ్రద్ధతో న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

## ప్రజా అర్జీలు గడువులోగా పరిష్కరించాలి--

### పిజిఆర్ఎస్‌కు 278 దరఖాస్తులు--

విభారె న్యూస్ నంద్యాల మా ప్రతినిధి ఫిబ్రవరి 09 :ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ, ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలకు కేటాయించాలని, బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరిష్కరించిన అర్జీలపై అర్జీదారుల సంతృప్తి స్థాయిని కూడా పరిశీలిస్తామన్నారు. రీఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమామహేశ్వరి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. మొత్తం 278 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు సమర్పించగా, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు సూచనలు జారీ చేశారు.



EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH. PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190